మౌలిక వసతులకు అధిక ప్రాధాన్యం

సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న చైర్‌పర్సన్ జయశ్రీ, కౌన్సిలర్ అనుపమారెడ్డి

పెద్దఅంబర్‌పేట, అక్టోబర్ 21: వార్డుల వారీగా అభివృద్ధి పనులకు ప్రాధాన్యం ఇస్తున్నట్టు మున్సిపల్ చైర్‌పర్సన్ పండుగల జయశ్రీ అన్నారు. సోమవారం మున్సిపాలిటీ పరిధిలోని కుంట్లూరులో ఉన్న గణేశ్‌నగర్ కాలనీలో రూ.18 లక్షలతో చేపడుతున్న సీసీ రోడ్డు పనులకు స్థానిక కౌన్సిలర్ కందాడి అనుపమారెడ్డితో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రాధాన్యత క్రమంలో కాలనీల్లో మౌలిక వసతులు కల్పిస్తున్నట్టు చెప్పారు. కార్యక్రమంలో కమిషనర్ రవీందర్‌రెడ్డి, కౌన్సిలర్లు హరిశంకర్, శ్రీనివాస్‌గౌడ్, డీఈ శివానందం, నాయకులు విజయ్‌శేఖర్‌రెడ్డి, సుప్రసేనారెడ్డి, కాలనీ వాసులు నరసింహారెడ్డి, శేఖర్ పగిళ్ల, సంతోష్, అశోక్, అనిల్‌కుమార్, సత్యనారాయణ, అరుణ్‌యాదవ్, అనసూయ, శైలజ, అంజి, భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నోటు పుస్తకాల పంపిణీ

విద్యార్థులకు నోటు పుస్తకాలు అందజేస్తున్న ఆర్గనైజేషన్ ప్రతినిధులు సత్యనారాయణగౌడ్ తదితరులు

పెద్దఅంబర్‌పేట, అక్టోబర్ 21: పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని చంద్రయూత్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో మున్సిపాలిటీ పరిధిలోని పసుమాములలో ఉన్న కేంద్ర ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు సోమవారం నోటు పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆర్గనైజేషన్ అధ్యక్షుడు సత్యనారాయణగౌడ్, ఉపాధ్యాయులు వాణి, సురేశ్, సాయికుమార్, ఆర్గనైజేషన్ సలహాదారులు శ్యామ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం

సీసీ రోడ్డు పనులను ప్రారంభిస్తున్న నాయకులు

చేవెళ్ల రూరల్, అక్టోబర్ 21: మండల పరిధిలోని కందవాడ గేట్ నుంచి నారాయణదాస్ గూడ వరకు, వయా పల్గుట్ట, కందవాడ మీదుగా రూ.1.95 కోట్లతో నిర్మిస్తున్న బీటీ రోడ్డు పనులను పీసీసీ ప్రధాన కార్యదర్శి జనార్దన్ రెడ్డి, ఏఈ ప్రభాకర్ సోమవారం ప్రారంభించారు. కార్యక్రమంలో టీపీసీసీ సంయుక్త కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి రాంరెడ్డి, కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు నర్సింహారెడ్డి, ఉపాధ్యక్షుడు శేఖర్ రెడ్డి, నాయకులు మల్గారి చిన్న జనార్దన్ రెడ్డి, వీరారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, పామెన జంగయ్య, యువ నాయకులు గంగిడి మధుసూదన్ రెడ్డి, రాఘవేందర్ రెడ్డి, అశోక్, రామయ్య, సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

పల్లెల ప్రగతికి ప్రత్యేక కృషి

- ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి
- లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులు అందజేత

ఆమనగల్లు : లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులు అందజేస్తున్న కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

ఆమనగల్లు, అక్టోబర్ 21: నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయమని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. నియోజకవర్గంలోని ప్రతి తండా, ప్రతి గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపిస్తామన్నారు. ఆమనగల్లు మున్సిపాలిటీ, మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన 22 మంది లబ్ధిదారులకు సోమవారం రైతు వేదిక భవనంలో తహసీల్దార్ లలిత అధ్యక్షతన కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అర్హులైన వారందరూ కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రాంపాల్‌నాయక్, వైస్ చైర్మన్ దుర్గయ్య, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఎస్సీ సెల్ మాజీ కో ఆర్డినేటర్ జంగయ్య, మండల, పట్టణ అధ్యక్షులు జగన్, మానయ్య, కౌన్సిలర్లు కృష్ణయాదవ్, లక్ష్మణ్, కేఎన్‌ఆర్ యువసేన అధ్యక్షుడు బాబా తదితరులు పాల్గొన్నారు.

కడ్తాల్‌లో..

కడ్తాల్: మండల కేంద్రంలో తహసీల్దార్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి వివిధ గ్రామాలకు చెందిన 66 మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి, షాదీముబారక్ చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో పీసీసీ సభ్యుడు శ్రీనివాస్ గౌడ్, డీసీసీ అధికార ప్రతినిధి శ్రీనివాస్‌రెడ్డి, డీసీసీ ప్రధాన కార్యదర్శి బీక్యనాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నర్సింహ, సింగిల్‌విండో డైరెక్టర్ వెంకటేశ్, జిల్లా నాయకులు గూడూరు భాస్కర్‌రెడ్డి, హన్మనాయక్ తదితరులు పాల్గొన్నారు.

దుకాణాలను వ్యాపారులకు కేటాయించాలి

డెయిరీ అభివృద్ధి సహకార సమాఖ్య చైర్మన్ అమిత్‌రెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న మాజీ ప్రజాప్రతినిధులు

కడ్తాల్, అక్టోబర్ 21: కడ్తాల్ పాలశీతలీకరణ కేంద్రం ఆవరణలో రెండేండ్ల క్రితం నిర్మాణం పూర్తి చేసుకున్న షాపింగ్ కాంప్లెక్స్ దుకాణాలను వెంటనే వ్యాపారులకు కేటాయించాలని మాజీ సర్పంచ్ గూడూరు లక్ష్మీ నర్సింహారెడ్డి , మాజీ ఉపసర్పంచ్ కడారి రామకృష్ణ కోరారు. సోమవారం తెలంగాణ డెయిరీ అభివృద్ధి సహకార సమాఖ్య చైర్మన్ గుత్తా అమిత్‌రెడ్డిని ఆయన కార్యాలయంలో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులకు పాల బిల్లులు సకాలంలో అందక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వెంటనే విడుదల చేయాలని కోరినట్లు తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ ప్రశాంత్‌నాయక్, చెన్న వెంకటేశ్ తదిత రులు పాల్గొన్నారు.

టీపీఎస్‌ఏ ఉపాధ్యక్షుడిగా సురేందర్

కొత్తూరు, అక్టోబర్ 21: తెలంగాణ రాష్ట్ర పంచాయతీ (టీపీఎస్‌ఏ) కార్యదర్శుల సంఘం ఉపాధ్యక్షుడిగా కొత్తూరు మండలం పెంజర్ల పంచాయతీ కార్యదర్శి సురేందర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ప్రభుత్వ గుర్తింపు పొందిన ఏకైక సంఘం టీపీఎస్‌ఏ సంఘానికి గ్రేడ్–1 కార్యదర్శి సురేందర్ ఎన్నికయ్యారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల కార్యదర్శులు సురేందర్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

బాధితుడికి ఎల్‌వోసీ అందజేత

ఎల్‌వోసీ అందజేస్తున్న మాజీ జడ్పీటీసీ దశరథ్‌నాయక్

కడ్తాల్, అక్టోబర్ 21: మండల పరిధిలోని చరికొండ గ్రామ పంచాయతీకి చెందిన మహ్మద్ హుస్సేన్ అనారోగ్యంతో బాధపడుతూ నిమ్స్ దవాఖానాలో చికిత్స పొందుతున్నాడు. మెరుగైన వైద్యం కోసం ఎల్‌వోసీ కావాలని మాజీ జడ్పీటీసీ దశరథ్‌నాయక్‌ను కోరారు. ఈ విషయమై ఆయన బీఆర్‌ఎస్ ఎమ్మెల్సీ నవీన్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన ఎమ్మెల్సీ రూ. 2లక్షల ఎల్‌వోసీ మంజూరు చేయించారు. ఈ ఎల్‌వోసీని సోమవారం నిమ్స్ దవాఖానాలో స్థానిక నాయకుడు లాల్‌కోట నర్సింహ గౌడ్‌తో కలిసి మాజీ జడ్పీటీసీ బాధితుడికి అందజేశారు.

సీపీఎం గ్రామ శాఖ కార్యదర్శిగా దాసు

ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 21: సీపీఎం కప్పపహాడ్ గ్రామ కార్యదర్శిగా దాసును ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. మండల పరిధిలోని కప్పపహాడ్‌లో సోమవారం సీపీఎం గ్రామ సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సీపీఎం జిల్లా కార్యదర్శి కాడిగల్ల భాస్కర్ హాజరై పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో రాక్షస పాలన కొనసాగుతున్నదన్నారు. అనంతరం అనంతరం నూతన కార్యదర్శిగా దాసును ఎన్నుకున్నారు. కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు సామేల్, మండల కార్యదర్శి జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

రైతులకు అండగా బీఆర్‌ఎస్ నాయకుల ధర్నా

మాడ్గుల చౌరస్తాలో నిరసన వ్యక్తం చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

మాడ్గుల, అక్టోబర్ 21: ప్రభుత్వం హామీ ఇచ్చినట్లు ఎకరాకు రూ.15 వేల రైతు భరోసా నిధులు వెంటనే విడుదల చేయాలని బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు ఏమిరెడ్డి జైపాల్ రెడ్డి డిమాండ్ చేశారు. రైతు భరోసా పథకం ఎత్తివేతను నిరసిస్తూ బీఆర్‌ఎస్ నాయకులు కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ ఆదేశానుసారం సోమవారం మండల కేంద్రంలో నిరసన వ్యక్తం చేశారు. అంబేద్కర్ కూడలి నుంచి తహసీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ చేపట్టారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అబద్ధాల హామీలతో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందన్నారు. రైతు భరోసా కింద ఎకరాకు రూ. 15వేలు ఇస్తామని చెప్పి రైతులను మోసం చేశారని చెప్పారు. మంత్రి తుమ్మల రైతు భరోసాను ఎత్తివేస్తామని చెప్పడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం తహసీల్దార్ వినయ్ సాగర్‌కు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలోని బీఆర్‌ఎస్ నాయకులు లాలయ్య గౌడ్, శంకర్ నాయక్, రాజావర్ధన్ రెడ్డి, నిరంజన్, సుభాశ్, పవన్ కుమార్ రెడ్డి, అలాజీ, శేఖర్, చేన్నకేశవ్, శివ, తానయ్య, చందు, నరేందర్, మల్లేశ్, బీఆర్‌ఎస్ నాయకులు పాల్గొన్నారు.

యాచారంలో పోలీసుల సైకిల్ పెట్రోలింగ్

మహిళలకు అవగాహన కల్పిస్తున్న పోలీసులు

యాచారం, అక్టోబర్ 21: మండల కేంద్రంలోని బస్టాండ్‌లో సోమవారం సాయంత్రం యాచారం పోలీసులు సైకిల్ పెట్రోలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఎస్సై సక్రునాయక్ మాట్లాడుతూ.. దొంగతనాల పట్ల ఎంతో అప్రమత్తంగా ఉండాలన్నారు. బస్టాండ్‌లో తరచూ దొంగతనాలు జరిగే అవకాశాలు అధికంగా ఉంటాయని తెలిపారు. బస్టాండ్‌లో ఎవరైనా అనుమానంగా కనిపించినా, దొంగతనానికి పాల్పడినా వెంటనే 100 నంబర్‌కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని కోరారు. సైకిల్ పెట్రోలింగ్‌తో ప్రజలకు నేరాలపై అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది అశోక్, సంతోష, రాధిక తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఉద్యోగం సాధించిన యువకుడికి సన్మానం

యాదయ్యను సన్మానిస్తున్న నవయూత్ సభ్యులు

ఆమనగల్లు, అక్టోబర్ 21: పట్టణంలోని నవ చైతన్య కాలనీకి చెందిన జంతుక యాదయ్య ఇటీవల వెలువడిన డీఎస్సీ ఫలితాల్లో ఎస్‌జీటీగా ఎంపికయ్యాడు. ఈ సందర్భంగా నవ యూత్ ఆధ్వర్యంలో సోమవారం యాదయ్యను నవయూత్ సభ్యులు, కాలనీ వాసులు సన్మానించారు. కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు వగ్గు మహేశ్, కాలనీ పెద్దలు జంతుక జానయ్య, నవయూత్ సభ్యులు జంతుక బాల్‌రాజ్, వస్పుల మల్లేశ్, వస్పుల శ్రీశైలం, జంతుక అశోక్, జంతుక రాజు, జంతుక కృష్ణ, జంతుక బాల్‌రామ్, వస్పుల శేఖర్, జంతుక శంకర్, జంతుక మహేష్, వస్పుల యాదగిరి, జంతుక కృష్ణ, వస్పుల కృష్ణ, జంతుక సురేష్, గద్ద శివ, దూళ్ల శివ తదితరులు పాల్గొన్నారు.

కళాశాల భవన నిర్మాణానికి దాతలు సహకరించాలి

ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పిలుపు

కళాశాల భవన శంకుస్థాపన పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, ఎమ్మెల్సీ కోదండరాంరెడ్డి

షాద్‌నగర్, అక్టోబర్ 21: పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలనే సంకల్పంతో నూతన కళాశాల భవన నిర్మాణానికి శ్రీకారం చుట్టామని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. పేద విద్యార్థుల అభ్యున్నతి దృష్ట్యా కళాశాల భవన నిర్మాణానికి దాతల సహకారం కచ్చితంగా ఉండాలని కోరారు. ఎమ్మెల్యే ప్రత్యేక శ్రద్ధతో సొంత నిధులతో పాటు దాతల సహకారంతో ప్రభుత్వ జూనియర్ కళాశాల నూతన భవన నిర్మాణానికి శ్రీకారంచుట్టారు. ఇందులో భాగంగానే సోమవారం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, ఎమ్మెల్సీ కోదండరాంరెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు ప్రతాప్‌రెడ్డి, బక్కని నర్సింహులు, బీష్వ కిష్టయ్య, మున్సిపల్ చైర్మన్ నరేందర్, బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జి అందె బాబయ్యలతో కలిసి భవన నిర్మాణ పనులను ప్రారంభించారు. నూతన భవన నిర్మాణ నమూనా చిత్రపటాన్ని కళాశాల అధ్యాపకులతో కలిసి ప్రారంభించారు. భవన నిర్మాణానికి వ్యాపారవేత్త పెంజర్ల యుగేందర్‌రెడ్డి రూ.25 లక్షలు, మరో వ్యాపార వేత్త నరేందర్‌రెడ్డి రూ.6 లక్షలు, షాద్‌నగర్ పట్టణానికి చెందిన వస్త్ర వ్యాపారి దండు వాసు రూ.5 లక్షలు, పీర్లగూడకు చెందిన ఖాదర్‌గోరీ రూ. 1.08లక్షలు విరాళంగా ప్రకటించడంతో ప్రజాప్రతినిధులు, విద్యార్థులు సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీలు వెంకట్రాంరెడ్డి, శ్యాంసుందర్‌రెడ్డి, విశాల, మాజీ ఎంపీపీలు ఖాజాఇద్రీస్, శివశంకర్‌గౌడ్, మాజీ మున్సిపల్ చైర్మన్ విశ్వం, నాయకులు యుగేందర్, శేఖర్, బాబర్‌ఖాన్, తిరుపతిరెడ్డి, శ్రీధర్, నరేశ్, రవి కుమార్, శ్రీనివాస్‌యాదవ్, వెంకటేశ్‌గౌడ్, రఘుమారెడ్డి, పురుషోత్తంరెడ్డి, జితేందర్‌రెడ్డి, రవితేజ, సత్యనారాయణ, శ్రీశైలంగౌడ్, రాములుగౌడ్, సర్వర్ పాష, నాగిళ్ల గోపాల్‌గుప్త, యాదవచారి, రఘునాయక్, శ్రీకాంత్‌రెడ్డి, చెన్నయ్య, ఆయా గ్రామాల నాయకులు, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కేశంపేటలో..

కేశంపేట మండలంలోని పలు గ్రామాల్లో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో నాయకులు గూడ వీరేశం, విశాల, జగదీశ్వర్, సురేశ్‌రెడ్డి, ఇబ్రహీం, అనిల్, లక్ష్మణ్, రామకృష్ణ, గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

పోలీసులు పనితీరు తదితర అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న సీఐ రాఘవేందర్‌రెడ్డి తదితరులు

ఆమనగల్లు: పోలీస్ అమరుడు కాసం హన్మంత్ రెడ్డి విగ్రహానికి పూలమాల వేస్తున్న ఎస్సై వెంకటేశ్

ప్రజా సేవలో పోలీసుల పాత్ర ఎంతో కీలకం

- ఆదిబట్ల సీఐ రాఘవేందర్‌రెడ్డి
- ఘనంగా పోలీసు సంస్మరణ దినోత్సవం
- అమరవీరులకు నివాళులు

ఆదిబట్ల, అక్టోబర్ 21: ప్రజాసేవలో పోలీసుల పాత్ర ఎంతో కీలకమని ఆదిబట్ల సీఐ రాఘవేందర్‌రెడ్డి అన్నారు. సోమవారం పోలీసు సంస్మరణ దినోత్సవం సందర్భంగా నాదర్‌గుల్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్ విద్యార్థులు 40 మంది ఆదిబట్ల పోలీస్ స్టేషన్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ప్రజాసేవలో పోలీసుల పాత్రపై విద్యార్థులకు వివరించారు. అనంతరం సీఐ మాట్లాడుతూ.. విద్యార్థులకు చట్టాలపై పూర్తిగా అవగాహన కలిగి ఉండాలన్నారు. కార్యక్రమంలో ఎస్సైలు వెంకటేశ్, రాజు, ఏఎస్సై యాదయ్య, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఆమనగల్లులో..

ఆమనగల్లు: సమాజ శ్రేయస్సే ఊపిరిగా.. ప్రజల కోసం ప్రాణాలే పణంగా పెట్టిన పోలీసు అమర వీరుల త్యాగం వెలకట్టలేనిదని ఎస్సై వెంకటేశ్ అన్నారు. సోమవారం స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణలో ఉన్న పోలీస్ అమరుడు కాసం హన్మంత్ రెడ్డి విగ్రహానికి ఆయన పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమనగల్లు పోలీస్ శాఖ, లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేవారు. శిబిరంలో 25 మంది యువకులు రక్తదానం చేశారు. అనంతరం ఎస్సై మాట్లాడుతూ.. విధి నిర్వహణలో ప్రాణాలర్పించిన పోలీసులు, అమర వీరుల త్యాగాలను మరువలేమన్నారు. కార్యక్రమంలో పీఆర్‌వో పాషా, లయన్స్ క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

కడ్తాల్‌లో..

కడ్తాల్: పట్టణంలో పోలీస్ అమర వీరుల దినోత్సవాన్ని తెలంగాణ యువజన సంఘాల ఐక్యవేదిక, వివేకానంద యూత్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ అమరవీరుల స్థూపం ఉన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వృద్ధులు, దివ్యాంగులు, మహిళలకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎస్సై శివశంకర వరప్రసాద్, మాజీ జడ్పీటీసీ దశరథ్‌నాయక్, పీసీసీ సభ్యులు శ్రీనివాస్‌గౌడ్, తెలంగాణ యువజన సంఘాల ఐక్యవేదిక అధ్యక్షుడు, జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎర్రోల్ల రాఘవేందర్, మాజీ ఉపసర్పంచ్ రామకృష్ణ, వివిధ పార్టీ నాయకులు, యువజన సంఘాల నాయకులు పాల్గొన్నారు.

కొత్తూరులో..

కొత్తూరు: పోలీసు అమర వీరుల త్యాగాలు సమాజానికి స్ఫూర్తిదాయకంగా నిలుస్తాయని కొత్తూరు ఎస్సైలు జి శ్రీనివాస్, మురళీగౌడ్ అన్నారు. పోలీసు అమరవీరుల దినోత్సవం సందర్భంగా కొత్తూరు పట్టణంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. నక్సలైట్ల చేతిలో అసువులు బాసిన అమరవీరులు త్యాగాలు వృథాగా పోవన్నారు. కార్యక్రమంలో నాయకులు దేవేందర్‌యాదవ్, జాండగూడెం సుదర్శన్‌గౌడ్, వీరమోని దేవేందర్, కౌన్సిలర్లు మాదారం నర్సింహాగౌడ్, నాయకులు శ్రీనివాస్‌గౌడ్, కర్రోళ్ల సురేందర్, చిల్కమర్రి నర్సింహ, బండి శ్రవణ్, వక్రమ్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

కడ్తాల్: పోలీస్ అమరవీరుల స్థూపం ఉన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న నాయకులు

కొత్తూరు: పోలీసు అమరులకు నివాళులర్పిస్తున్న పోలీసులు

గొర్రె కనిపిస్తే గుటుక్కే!

- కటకటాల్లోకి ఇద్దరు మేకల దొంగలు
- కారులో వచ్చి చోరీలు.. పదికి పైగా కేసులు

నిందితులు వెంకటేశ్, కోటేశ్

పెద్దఅంబర్‌పేట, అక్టోబర్ 21: గొర్రె కనిపిస్తే గుటుక్కే. మే అన్న శబ్దం వస్తే చాలు మాటేసి మూట కట్టేస్తారు. కారులో వచ్చి కమ్మేసి ఖతం చేస్తారు. ఆపై అమ్మేస్తారు. మేకలు, గొర్రెలను ఎత్తుకెళ్తున్న ఇద్దరు దొంగలను అబ్దుల్లాపూర్‌మెట్ పోలీసులు పట్టుకున్నారు. ఇన్‌స్పెక్టర్ అంజిరెడ్డి కథనం ప్రకారం.. అబ్దుల్లాపూర్‌మెట్ మండలం అనాజ్‌పూర్‌లో కట్టేసిన ఐదు మేకలను గుర్తు తెలియని దుండగులు ఎత్తుకెళ్లారు. కాపరి నాయకపు నాగరాజు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. నల్లగొండ జిల్లా హాలియా చెక్‌పోస్టుకు చెందిన సంపంగి వెంకటేశ్, నిడమనూర్ మండలం ముకుందాపురం గ్రామానికి చెందిన సంపంగి వెంకటేశ్ అలియాస్ కోటేశ్‌ను సోమవారం మండల పరిధిలోని కొత్తగూడ చౌరస్తాలో అదుపులోకి తీసుకున్నారు. వీరిని విచారించగా.. మేకలు దొంగతనం చేసినట్టు అంగీకరించారు. వీరిద్దరు కూలీ పనులు చేస్తూనే మేకలు, గొర్రెలను ఎత్తుకెళ్లినట్టు తేల్చారు. మేకల దొంగతనానికి కారులో వచ్చేవారు. కారు డిక్కీతోపాటు ముందు భాగంలో మేకలు ఎక్కించేవారు. ఆపై సమీపంలోని వారాంతపు సంతల్లో విక్రయించేవారు. వచ్చిన డబ్బుతో మద్యం తాగుతూ జల్సా చేసేవారు. అబ్దుల్లాపూర్‌మెట్, యాచారం, మంచాల, మహేశ్వరం, చౌటుప్పల్, ఇబ్రహీంపట్నం, నారాయణపూర్ పోలీస్ స్టేషన్‌ల పరిధిలోనూ ఇద్దరు కలిసి మేకలు, గొర్రెల దొంగతనానికి పాల్పడ్డారు. వీరిపై పదికిపైగా కేసులు ఉన్నాయి. గతంలోనూ పలు దొంగతనాల కేసులో జైలుకు వెళ్లివచ్చారు. అయినప్పటికీ మారలేదు. వీరి వద్ద నుంచి 5 మేకలు, రూ.1.4 లక్షల నగదు స్వాధీనం చేసుకుని రిమాండ్‌కు తరలించినట్టు పోలీసులు తెలిపారు.

పశువులకు గాలికుంటు నివారణ టీకాలు తప్పనిసరి

షాబాద్: రేగడిదోస్వాడలో పశువుకు గాలికుంటు నివారణ టీకా వేస్తున్న డాక్టర్ చంద్రశేఖర్‌రెడ్డి

షాబాద్, అక్టోబర్ 21: పశువులకు తప్పనిసరిగా గాలికుంటు నివారణ టీకాలు వేయించాలని షాబాద్, రేగడిదోస్వాడ పశువైద్యాధికారులు స్రవంతి, చంద్రశేఖర్‌రెడ్డి అన్నారు. సోమవారం మండల పరిధిలోని సోలీపేట్, రేగడిదోస్వాడ, నరెడ్లగూడ, అంతారం గ్రామాల్లో సిబ్బందితో కలిసి పశువులకు గాలికుంటు నివారణ టీకాలు వేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... పశువుల ఆరోగ్యంపై రైతులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో వైద్యసిబ్బంది శ్రీనివాస్, కృష్ణమూర్తి, బలరాం, సుధాకర్, శ్రీకాంత్, బాల్‌రాజ్, రాణి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

338 పశువులకు టీకాలు

ఆమనగల్లు: మండల పరిధిలోని పోలేపల్లిలో 326 ఆవులకు, 12 గేదెలకు ఉచితంగా గాలికుంటు నివారణ టీకాలు వేశామని పశువైద్యాధికారి అగ్నివేశ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పాడి రైతులు పశువులకు టీకాలు వేయించి వ్యాధి బారిన పడకుండా కాపాడుకోవాలని సూచించారు. కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది సులేమాన్, యాదయ్య, బురానుద్దీన్, పాలాక్ష, హరీశ్, రమేశ్, ప్రకాశ్ పాల్గొన్నారు.

149 పశువులకు టీకాలు..

మొయినాబాద్: పశువుల ఆరోగ్యంపై రైతులు అప్రమత్తంగా ఉండాలని పశువైద్యాధికారులు డాక్టర్ అహ్మద్, డాక్టర్ దేవిరెడ్డి అన్నారు. మండల పరిధిలోని చిలుకూరులో 149 పశువులకు గాలికుంటు నివారణ టీకాలు డాక్టర్ అహ్మద్ ఇచ్చారు. కాశీంబౌలిలో డాక్టర్ దేవిరెడ్డి పశువులకు గాలికుంటు నివారణ టీకాలు ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పశులకు గాలికుంటు వస్తే వాటి ఆరోగ్యం దెబ్బతింటుందని చెప్పారు.

మృతుడి కుటుంబానికి ఆర్థికసాయం

మృతుడి కుటుంబానికి ఆర్థికసాయం అందజేస్తున్న బట్టు శ్రీనివాస్

యాచారం, అక్టోబర్ 21: మండల పరిధిలోని కిష న్‌పల్లికి చెందిన జాపాల పెద్ద మల్లయ్య ఇటీవల అ నారోగ్యంతో మృతి చెందాడు. ఇంటి పెద్ద దిక్కును కోల్పోయిన నిరుపేద కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి బట్టు శ్రీనువాస్ రూ.5 వేలు అందజేశారు. కార్యక్రమంలో కంబాలపల్లి సాయిలు, చెలిమల బాలకృష్ణ, జాపాల నర్సింహ, ముదిగొండ రామచంద్రి తదితరులు పాల్గొన్నారు.

ఎలికట్ట దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు

దర్గాలో ప్రత్యేక పార్థనలు చేస్తున్న ఎమ్మెల్సీ

షాద్‌నగర్/షాద్‌నగర్ రూరల్, అక్టోబర్ 21: ఉర్సులో భాగం గా ఫరూఖ్‌నగర్ మండల పరిధిలోని ఎలికట్ట గ్రామంలోని హజరత్ సయ్యద్ అబ్బాషా ఖాద్రీ చిస్తీ ఉర్సియాత్ పీర్ గయాబ్ షా దర్గాలో సోమవారం మహబూబ్‌నగర్ ఎమ్మెల్సీ నవీన్‌కుమార్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్‌లు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఉత్సవాలను మూడు రోజుల పాటు ఘనంగా నిర్వహించడం సంతోషకరమన్నారు. ఇందులో భాగంగానే ఉర్సు ఉత్సవ కమిటీ సభ్యులు వారిని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ఎంఎస్. నటరాజన్, నాయకులు మన్నె నారాయణయాదవ్, యాదయ్య, మల్లేశ్, దర్గా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

శంకర్‌పల్లి నుంచి శబరికి అయ్యప్పల పాదయాత్ర

శంకర్‌పల్లి నుంచి శబరికి పాదయాత్రగా వెళ్తున్న అయ్యప్ప మాలధారులు

చేవెళ్ల రూరల్, అక్టోబర్ 21: శంకర్‌పల్లి నుంచి శబరిమల వరకు పాదయాత్రగా సోమవారం పట్టణానికి చెందిన అయ్యప్ప మాలధారులు వెళ్లారు. ఈ సందర్భంగా పట్టణంలోని అయ్యప్ప స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అర్చకులు స్వాములకు ఇరుముడి కట్టారు. ప్రశాంత్ గురుస్వామి ఆధ్వర్యంలో అయ్యప్ప మాలధారులు శబరిమల మహాపాదయాత్రకు బయలుదేరారు. కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకుడు గోవింద్ రెడ్డి, సాయి కిరణ్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, ప్రేమ్ గౌడ్, సోనుసింగ్, యశ్వంత్, ప్రవీణ్, వంశీ ఉన్నారు.